CHAITHANYA RATHAM
WEDNESDAY 14 DECEMBER 2022
https://www.telugudesam.org/



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

ఎన్టీఆర్ పిలుపుతో పిన్న వయసులోనే శాసనసభలో అడుగుపెట్టిన గడ్డం రుద్రమదేవి మరణం విచారకరం. వారు ప్రజలకు సేవలు చిరస్మరణీయం.




వాతావరణం

32°

| గురు | శుక్ర | శని |
|---|---|---|
| 31° | 32° | 32° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# ఆలోచనా వైవిధ్యం

## చంద్రబాబు నిర్మాణం, జగన్ విధ్వంసం

> జీవితాల్ని మార్చటానికి ఒక్క ఆలోచన చాలు. ఒక నాయకుని దూరాలోచన భావితరాల బంగరు భవితకు బాటలు చూపింది. మరొక నాయకుని దురాలోచన భావితరాలకే కాదు రాష్ట్ర భవిష్యత్ నే డోలాయమానంలో పడేసింది. ఇరువురి ఆలోచనలు గమనించి తమ భవిష్యత్ నిర్దేశకులు ఎవరనేది ప్రజలే బేరీజు వేసుకోవాలి.

ఒక ఆలోచన రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తే, మరొక ఆలోచన తిరోగమనం వైపు దారిమళ్ళించింది. చంద్రబాబు, జగన్ ఆలోచనల్లో ఎంతో వ్యత్యాసముంది. వారిరువురినీ ఒకరితో మరొకరిని పోల్చడం సమంజసం కాదు. అయినా ఇద్దరి ఆలోచనా సరళి బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాభివృద్ధి ధ్యాసలో నిమగ్నమైన చంద్రబాబు తాను చేసింది చెప్పుకోలేక పోయారు. అదే సమయంలో ప్రజలను మభ్యపెట్టే వాగ్దానాలు చేయడంపైనే జగన్ సమయమంతా కేటాయించారు. ఆ పొరపాటు రాష్ట్రానికే కాక, భావితరాల భవిష్యత్‌కు శాపంగా మారింది. చంద్రబాబు ఆలోచన సంపద సృష్టికి దారితీసి రాష్ట్రాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపింది. జగన్ యోచన ప్రజావేదిక ధ్వంసంతో ప్రారంభమై, విధ్వంసకర పాలన దిశగా సాగింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. చివరకు ఉద్యోగుల వేతనాలు సైతం రుణం దొరికితేనే ఇచ్చే పరిస్థితి వుంది. చంద్రబాబు ఆలోచన ప్రజల జీవన ప్రమాణాలలో మార్పునకు దోహదపడింది. జగన్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఇసుక విధానం, నిర్మాణరంగంపై కారుమబ్బులు కమ్మేలా చేసింది. పొట్ట చేతబట్టుకొని వలసపోతున్న కార్మికుల దుస్థితి ఇప్పటికీ కళ్లముందే కదలాడుతోంది. 'అన్న' క్యాంటీన్ల ఏర్పాటుతో అన్నార్తుల ఆకలి తీర్చే యోచన చంద్రబాబుదైతే, వాటిని మూసివేయించే కక్షపూరిత ఆలోచన జగన్‌ది. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్ట్‌లు, పరిశ్రమలు చంద్రబాబు హయాంలో పురుడు పోసుకున్నాయి. రివర్స్ టెండరింగ్ పేరుతో తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల కారణంగా పారిశ్రామికవేత్తలు పరారయ్యే పరిస్థితి జగన్ పాలనలో నెలకొంది.

LISTEN WATCH

**అభిప్రాయం**

తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకుంటుందా?



| లేదు | తెలీదు | అవును |
|---|---|---|
| 90% | 6% | 4% |

రేపటి ప్రశ్న : రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించాలన్న యనమల రామకృష్ణుడి డిమాండ్‌తో ఏకీభవిస్తారా?

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




## ఏపీకి ఒక్కటే రాజధాని : కేంద్రం స్పష్టీకరణ

ఏపీకి ఒక్కటే రాజధాని అని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో మంగళవారం విస్పష్ట ప్రకటన చేసింది. విభజన హామీలు, సాయంపై ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కొత్త రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.2,500 కోట్లు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఒక్క రాజధానికి మాత్రమే నిధులిచ్చాం తప్ప, రాజధానులకు కాదని వివరించారు. విభజన చట్టం నిబంధనలు, నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారమే ఏపీకి ఆర్థికసాయం అందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం నాటి నుంచి వైసిపి ప్రభుత్వానికి చెంప ఛెళ్లు మనిపిస్తోంది. హోదా ఇచ్చే ప్రసక్తి లేదని ఒకరోజు చెబితే, పోలవరం గడువులోగా పూర్తయ్యే అవకాశం లేదని మరో రోజు చెప్పి షాక్ ఇచ్చింది. వీటిపై ప్రభుత్వ పెద్దలు నోరు మెదపక కపకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఉత్తరాంధ్ర పేజీ 2



పన్నులు వసూలు చేయలేక

సంపాదకీయం పేజీ 8



తెలుగుదేశం విజయం ఆంధ్రప్రదేశ్‌కు అనివార్యం

ప్రజావాణి పేజీ 9



బిసిలను అవమానించడానికే వైసిపి సమీక్షలు: కాల్వ

ప్రత్యేకం పేజీ 14



చంద్రబాబుతో బ్రిటీష్ ఉన్నతాధికారి భేటీ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఉద్యోగులకు నేటికీ జీతాలు ఇవ్వకపోవడంపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితులు ఉన్నాయని అనిపిస్తోంది.

- వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్యే విశాఖ ఈస్ట్



## అదే... ధ్యేయం

పిలుపు

### వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమవ్వాలి

వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం గజపతినగరం మండలంలోని మరుపల్లి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. జగన్ కక్ష సాధింపు పాలనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలన్నారు.

న్యాయం కాదు

### అర్హుల సంక్షేమ పథకాల తొలగింపు తగదు

అర్హుల సంక్షేమ పథకాలు తొలగింపు తగదని విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి 5, 6, 7 వార్డుల్లో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అర్హుల సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తోందని చెప్పారు.

ఇదే మనఖర్మ

### సంక్షేమ పాలన కాదు సంక్షోభ పాలన

'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' సీతంపేట మండలం గాటి గుమ్మడ, గుమ్మడ, దబర, దంజుపాయి, కోసంగి గ్రామల్లో నిర్వహించారు. పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా మారిందని, నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతున్నాయని విమర్శించారు. సంక్షేమ పాలన చేస్తున్నామంటూ రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.



# వైసిపి బెదిరింపులకు పారిపోతున్న కంపెనీలు

- రాష్ట్రంలో సామన్యుడు బతికే అవకాశం లేదు
- పార్వతీపురం ఇన్‌చార్జ్ బొబ్బిలి చిరంజీవులు

పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెదపెంకి పంచాయతీ బైరిపురం గ్రామంలో పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా చిరంజీవులు గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకొంటూ, రాష్ట్రంలో వైసిపి దుర్మార్గ పాలనను ప్రజలు తరిమి కట్టాలని పిలుపినిచ్చారు. జగన్ దెబ్బ కు పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోతున్నాయని చివరకు జాకీ డ్రాయర్లు కంపెనీ కూడా వైసిపి నాయకుల బెదిరింపులకు పక్కరాష్ట్రం పారిపోయిందన్నారు. రాబోయే తరాల భవిష్యత్ కోసం విజన్ ఉన్న చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని, దీనికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఏ వర్గాన్నీ వైసిపి ప్రభుత్వం విడిచిపెట్టలేదని ఎస్సీలకు చెందిన 27 ప్రభుత్వ పథకాలను నిలిపివేశారని ఆయన వివరించారు. రాష్ట్రంలో సామాన్యుడు బతికే దానికి అవకాశం లేకుండా జగన్ పాలన ఉందన్నారు.

# టిడ్కో ఇళ్ల విషయంలో ప్రజలకు అన్యాయం చేస్తున్న గుడివాడ

టిడ్కో గృహాల విషయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి పట్టణంలో పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ఆయన చేతకాని తనం వలనే 1800 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. అనకాపల్లిలో పేదలు మంత్రి అమర్నాథ్‌కు కనిపించడం లేదని అన్నారు. పట్టణం, 80వ వార్డు, గవరపాలెంలోని శ్రీ నూకాంబికా అమ్మవారి గుడి, విల్లూరి వారి వీధి, ఎస్ సి కాలనీ, రజకుల కాలనీ ప్రాంతాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

తెలుసుకోండి

### వైసిపివల్లే రాష్ట్రానికి ఈ ఖర్మ

వైసిపి నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం వలనే రాష్ట్రానికీ ఈ ఖర్మ పట్టిందని సత్యనారాయణ అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ టిడ్కో గృహాల విషయంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.



LISTEN

మందస మండలం, నర్సింగపురం పంచాయతీ పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతు శిరీష పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.



### పన్నులు వసూలు చేయలేక సచివాలయ ఉద్యోగుల ఆత్మహత్య

జీతాల కోసం కలెక్టర్ కార్యాలయం, సచివాలయ సిబ్బంది ధర్నాలు చేసే స్థితికి వచ్చారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం వేసే పన్నులు వసూలు చేయలేక, సచివాలయ ఉద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. టిడ్కో ఇళ్లు ఇప్పటికీ పూర్తి చేయడం లేదని, అర్హులను తొలగించి వైసిపి నేతలకు ఇల్లు కేటాయించుకున్నారని ఆరోపించారు. డబ్బులు కట్టిన వారికి పూర్తి ఇల్లు కేటాయించడం లేదనీ, సగం డబ్బు మాత్రమే ఇస్తున్నారన్నారు. ప్రజల సొమ్ము తింటే ప్రభుత్వానికి శాపం తగులుతుందని, పేదవాళ్ల పొట్ట కొడుతున్నారని బండారు మండిపడ్డారు. పేదవాడి మీద రాజకీయం చేస్తున్నారని, టిడ్కో ఇళ్లను వైసిపి నేతలు దొడ్డిదారిన అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఖర్మ కొద్దీ జగన్ ముఖ్యమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి పదే పదే మాట ఎందుకు మారుస్తున్నారని సత్యనారాయణ ప్రశ్నించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రోడ్లపై గుంతలను పూడ్చలేని జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానులు నిర్మిస్తాననడం హాస్యాస్పదం. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదు.

– నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

## సంక్షిప్తం

ఎదుర్కొందాం

### డ్రగ్స్, గంజాయికి నిలయంగా మారిన రాష్ట్రం

అన్నపూర్ణగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం నేడు డ్రగ్స్, గంజాయికి నిలయంగా మార్చివేసిందంటూ తెలుగు యువత పోలీసు స్టేషన్‌ల వద్ద ఆందోళన చేసి వినతిపత్రాలు అందజేశారు. కామవరపు కోట మండల తెలుగు యువత తడికలపూడి పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. తెలుగు యువత నాయకుడు నూతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం గంజాయికి నిలయంగా మారిందన్నారు.

మద్దతుకోసం

### అయినవల్లి లంక గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

అయినవల్లి మండలం అయినవల్లి లంక గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్. మండల ప్రధాన కార్యదర్శి కుడిపూడి బుజ్జి, అయినవల్లి టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి రఘు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ప్రారంభించారు.ముఖ్య అతిథు లుగా పి గన్నవరం నియోజక వర్గం కో కన్వీనర్ నామన రాంబాబు, డొక్కా జగన్నాధం (నాథ్ బాబు) పాల్గొన్నారు.

ఆందోళన

### దళితుల సమరభేరి ర్యాలీ కరపత్రాలు విడుదల

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా దళితుల సమరభేరి ర్యాలీ కరపత్రాలను తోట సీతా రామలక్ష్మి విడుదల చేశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు, ప్రధాన కార్యదర్శి పీతల శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు యెద్దు యేసు పాదం, టిడిపి నాయకులు దండిపాటి రాజు, కొడమంచిలి ప్రభాకర్, మాత సురేష్ బాబు, గండికోట నందిరాజు, కాకర చిట్టిబాబు, మాడెల్ సురేష్, ఉన్నమట్ల వీర్రాజు, కోళ్ల నాగబాబు తదితరులు ఉన్నారు.

# పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు: పోలవరంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజా సమస్యల నమోదు చేసుకున్నాం: బొరగం శ్రీనివాసులు

పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయగూడెం మండలం, కొవ్వాడ గ్రామాల్లో టిడిపి నేతలు "ఇదేం ఖర్మ మన రాష్ట్రాని"కి కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ప్రతీ ఇంటికి వెళ్లి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. టిడిపి పోరాటానికి మద్దతుగా 091- 92612 92612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలి కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి సున్నం నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మొడియం సింగరాజు, పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మడకం కన్నపరాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కోర్సా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



LISTEN

అయినవల్లి లంక గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాధవి రమణ, మద్దాల సుబ్బారావు, సలాది పుల్లయ్యనాయుడు, ప్రాయంపురాజు సత్యనారాయణ రాజు, కళ్ళేబల్లి వెంకట సుబ్బరాజు, నేదుమూరి వీరాజు తదితరులు

## టిడిపి అధికారంలోకి వస్తేనే సమస్యలకు పరిష్కారం: నల్లమిల్లి

అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో "ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి" కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కి మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ పెదపూడి మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదుకుంటాం

### రాఘవాపురంలో 'ఇదేం ఖర్మ'

ద్వారకా తిరుమల మండలం ఐఎస్ రాఘవాపురం, జగన్నాథపురం పంచా యతీలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. గోపాలపురం పార్టీ ఇంఛార్జ్ ముద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.

కష్టాలు

### మాటలు తప్ప వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు

గండేపల్లి గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాటలు తప్ప చేసిందేమి లేదన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటిపడిం దన్నారు. అన్నీ రోడ్లు పాడైపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దెదించి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోతుల మోహనరావు అన్నారు.



LISTEN

తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో తాలుకా ఆఫీస్ సెంటర్ అన్న క్యాంటీన్ వద్ద ముత్యాల ప్రఫుల్ పుట్టిన రోజున అన్నదానం నిర్వహించారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.
తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొని అండగా నిలవాలి.
అన్నదాతలను ఆదుకోలేని ప్రభుత్వం ఎందుకు?

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



పోరుబాట

ప్రచారం

## అసమర్థ ప్రభుత్వం వల్లే రైతులకు ఇబ్బందులు

వైసిపి అసమర్థ పాలన వల్ల రైతులు ఇబ్బందులు పడుతు న్నారని. ధాన్యం సేకరించే దిక్కు లేక. గోనె సంచులు ఇచ్చే నాథుడు లేక అష్టకష్టాలు పడుతున్నారని టిడిపి పెనమలూరు ఇన్‌చార్జి బోడె ప్రసాద్ అన్నారు. 'ఇదేం ఖర్మ మన రైతాంగానికి..'లో భాగంగా మంగళవారం పెనమలూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో రైతులు మరింత భయాందోళన చెందుతున్నారన్నారు.

పర్యటన

## తుఫాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన

వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం పేర్లపాడు గ్రామంలో మాండుస్ తుఫాను ప్రభావిత ప్రాంతాన్ని మంగళవారం టిడిపి నేతలు పరిశీలించారు. తుఫాను ప్రభావానికి తీవ్రంగా తడిసిపోయి దెబ్బతిన్న పంటలను టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చూశారు. వర్ష ప్రభావిత ప్రాంత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వెల్లటూరులోని రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

పరిశీలన

## వైసిపిని ఇంటికి పంపితేనే రాష్ట్రానికి విముక్తి

వైసిపిని ఇంటికి సాగనంపితే రాష్ట్రానికి విముక్తి లభిస్తుందని పలువురు టిడిపి నేతలు అన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుశారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. త్వరలోని టిడిపి పాలన వస్తుందని, అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు.

# వైసిపి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ప్రజల ఎదురుచూపు : గద్దె

పందవాలు

రాష్ట్రంలోని ప్రజలకు ఉపాధి పూర్తిగా నిర్వీర్యం అయిందని, ఖర్చులు పెరిగిపోయాయని, ఆదాయం గణనీయంగా పడిపోయిందని, జగన్ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ విమర్శించారు. మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళ్ళి వారి యోగక్షేమాలు అడుగుతుంటే తాము జగన్ ప్రభుత్వంలో పడరాని పాట్లు పడుతున్నామని. జీవనం గడపడం కూడా చాలా కష్టంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్ కేవలం మాటలతో మభ్యపెట్టడానికి 175 సీట్లు గెలుస్తామంటూ పగల్భాలు పలుకుతున్నారని. ఒక్కసారి ప్రజలలోకి వస్తే ప్రజలు పడుతున్న సమస్యలేంటో తెలియడంతో పాటు. వైకాపా ప్రభుత్వంపై ప్రజలు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో తెలుస్తుందన్నారు. యువత జీవితాలను, భవిష్యత్తును జగన్ అంధకారంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

పర్యటన

### ప్రజల సమస్యల నమోదు

పండరీపురంలో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పొట్లూరి సాయిబాబు, ఎస్. ఫిరోజ్, ముమ్మనేని ప్రసాద్, మోటువర్తి లక్ష్మీ, శైలజ పాల్గొన్నారు.



LISTEN

క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేస్తున్న టిడిపి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ నేత బోండా ఉమా



LISTEN

తెలుగు రైతు కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడివాడలోని గుడ్లవల్లేరు మండలంలో మంగళవారం వర్ష ప్రభావిత పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.

మండిపాటు

## ఇదేం ఖర్మ అంటూ రాష్ట్ర ప్రజలు తలలు బాదుకుంటున్నారు

వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు 'ఇదేం ఖర్మ..' అని నెత్తి, నోరు బాదుకుంటున్నారని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 4వ వార్డులో సోమవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు సారథ్యంలో పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, పార్టీ శ్రేణులు సమష్టిగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. రాష్ట్రంలోని మైనారిటీ, దళిత బహుజన మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు, అత్యాచారాలు, క్షీణించిన శాంతిభద్రతలు, ధరల పెరుగుదల, మద్యం, మత్తు పదార్థాల వాడకం, అన్నదాతల ఆర్తనాదాలు, నిరుద్యోగ సమస్యలను అందరికీ వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానిక మహిళలు, యువకులు, వ్యాపారులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునైనా ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనలో నష్టపోయిన వారికి అండగా ఉండేందుకే చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారని చెప్పారు. టిడిపి హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. అదే అభివృద్ధి మళ్లీ మనకు రావాలన్నా, అమరావతిని తిరిగి సాధించుకోవాలన్నా చంద్రబాబు గెలిచి తీరాలన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పొగాకు రైతుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పొగాకు బోర్డు, బ్యాంకర్లు స్పందించి వారిని ఆదుకోవాలి.

- సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, మాజీ మంత్రి



కనికరించండి

డిమాండ్

## తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మాండస్ తుపాన్ ప్రభావం వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. త్రిపురాంతకం మండలంలోని పలు గ్రామాలలో దెబ్బ తిన్న పంటలను ఆయన పరిశీలించారు. రైతులకు నష్టపరిహారం అందేలా రెవెన్యూ వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

విజ్ఞప్తి

## తుపాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మండస్ తుపాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బిఎన్.విజయ్‌కుమార్ పరిశీలించారు. చేకూరపాడు, ఉప్పుగుండూరు, మట్టిగుంట గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను పరామర్శించారు. 50వేల ఎకరాల దాక అనేక పంటలు తుపాను వల్ల దెబ్బతిన్నాయని తెలిపారు.

డిమాండ్

## మత్తు పదార్థాల నియంత్రణకు కృషి చేయండి

తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మంగళవారం తెలుగు యువత నాయకులు దుత్తలూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాజీరామ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. టీడీపి తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి సిముని విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువత గంజాయి, డ్రగ్స్‌తో పెడతోవ పడుతున్నారన్నారు. డ్రగ్స్‌ను నియంత్రించాలని కోరారు.



LISTEN

వేమూరు, చుండూరుల్లో మాండూస్ తుపాను ధాటికి నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, తదితరులు

# తుపానులతో రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఆదుకోవడం లేదు: ఆనందబాబు

ప్రకృతి కన్నెర్ర

బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గం లోని చుండూరు, అమృతలూరు మండలాలల్లో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మంగళవారం పర్యటించారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. ఆయా మండలాల్లో భారీ ఎత్తున వరి పంట నీట మునిగిందని ఆనంద బాబు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా రైతులు తుపానులతో నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆరోపించారు. మూడున్నరేళ్లలో మంత్రి నాగార్జున ఆలపాడువైపు కన్నెత్తి కూడా చూడలేదని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు పంట నష్టపోతున్నారన్నారు.

డిమాండ్

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయాలని ఆనంద బాబు డిమాండ్ చేశారు. రెండో పంటగా వేసిన మొక్కజొన్నను సైతం కొందరు రైతులు నష్టపోయారన్నారు. తక్షణమే వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జగన్ పాలనలో ముందస్తు చర్యలు లేవన్నారు. అసలు రైతులను, వ్యవసాయాన్ని పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. వైసీపీ నేతల మాటలు కోటలు దాటుతున్నాయే కానీ, చేతలు మాత్రం తాడేపల్లి ప్యాలెస్ దాటం లేదని ఎద్దేవా చేశారు. ఎటు చూసినా పొలంలోనే తడిసి ఓదెలు ఉంటున్నాయని, తడిసిన ధాన్యాన్ని అన్నదాలు ఆరబెట్టేందుకు నానా యాతనలు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎటుచూసినా ఇవే దృశ్యాలు కనబడుతున్నాయని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందా? లేదా? ఆయన డిమాండ్ చేశారు. సాంకేతికంగా నష్టతీవ్రత 33శాతం లేకపోయినా అంతకు మించి నష్టం వాటిల్లిందని రైతులు చెప్పారు.



LISTEN

ప్రకాశం జిల్లా, కొండేపిలో తుపాను వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి తదితరులు

## పార్టీలకతీతంగా నష్టపరిహారం అందించాలి

ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ మాండూస్ తుఫాను ప్రభావిత ప్రాంతాలలో మంగళవారం పర్యటించారు. ఒంగోలు మండలం లో ముందుగా వలేటివారిపాలెం కరవాది, చేజర్ల, ఉలిచి గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పొగ తోటలు, పంట పొలాలు పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. అనంతరం వ్యవసాయ శాఖాధికారులతో మాట్లాడి ప్రతి ఒక్క రైతుకు పార్టీలకు అతీతంగా నష్ట పరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# రాయలసీమ



టిడిపి అధిష్టానం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలి. పార్టీ అభివృద్ధికి కష్టపడాలి.

– చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి

## సంక్షిప్తంగా..

ఆవేదన

### మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడండి

రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, యువత మత్తుకు బానిస కాకుండా చూసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని కోరారు. స్థానిక తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

ఆందోళన

### ఇసుక అక్రమ రవాణా, అవినీతి దందాలతో పాలన

ఇసుక అక్రమ రవాణా, అవినీతి దందాలతో రాష్ట్రంలో పాలన సాగుతోందని టిడిపి కళ్యాణ దుర్గం ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజ కవర్గం 13వ వార్డులో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' జరిగింది. టిడిపి నేతలు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసు కున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలన్నారు.

ఆక్రందన

### మత్తు పదార్థాల సరఫరాపై చర్యలు తీసుకోండి

గంజాయి, మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని, ఎంతటి వారినైనా వదిలిపెట్టొద్దని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు కోరారు. తెలుగు యువత ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎంఆర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వినోద్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపడంలో జగన్ విఫలమయ్యారన్నారు.




LISTEN

రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలివ్వకుండా మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని, ఈ మహమ్మారిని పోలీసులు నిర్మూలించాలంటూ శ్రీకాళహస్తిలోని వన్‌టౌన్ పీఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న టిడిపి నేతలు

అండగా..

### వర్ష బాధిత ప్రాంతాల్లో టిడిపి నేతల పర్యటన

గడిచిన నాలుగు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు జన జీవనం అతలాకుతలమైందని, బాధితులను ప్రభుత్వం ఆదుకో వాలని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ కోరారు. తిరుపతిలోని లోతట్టు ప్రాంతమైన జైభీమ్ నగర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. 50 బాధిత కుటుంబాలకు రెండేసి దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రతి కుటుంబం ఇబ్బంది పడిందని, ప్రభుత్వం అందజేసిన నిత్యావసర వస్తువులు ఏమాత్రం సరిపోలేదన్నారు.

## పరిటాల రవి ఆశయ సాధనకు ముందుకు సాగుదాం : శ్రీరామ్

రాష్ట్రంలో వ్యక్తమవుతున్న వైసీపీపై వ్యతిరేకత, వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదు

పరిటాల రవీంద్ర ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ తనతో నడవాలని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ధర్మవరం రూరల్ మండలంలోని దర్శినమల గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగితెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు పేదలు, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు కంటతడి పెట్టిస్తున్నాయన్నారు. వైసీపీపై వ్యతిరేకత ప్రజలనుంచి వ్యక్తమవుతోందన్నారు. అర్హత ఉన్నా పింఛన్లు, నేతన్ననేస్తం, అమ్మ ఒడి తదితర సంక్షేమ పథకాలను ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా ధరలు పెంచి ప్రజలను అష్టకష్టాలు పెట్టిన వైసీపీకి వచ్చే ఎన్నికలలో పరాభవం తప్పదని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

భరోసా

### దౌర్భాగ్య పరిస్థితులు

వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క పరిశ్రమ కూడా రాకపోగా ఉన్న పరిశ్రమలే పారిపోయే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు.



LISTEN

ఏర్పేడు మండలం కృష్ణంపల్లిలో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' జరిగింది. టిడిపి నేత గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ తన కోసం ఎలహంక, లోటస్‌పాండ్, ఇడుపులపాయ, తాడేపల్లి, రిషికొండలలో ప్యాలెస్‌లు కట్టుకున్నాడు. ఐదు కోట్ల జనాభాకు సెంటు స్థలంలో ఐదే ఇళ్లు కట్టాడు. కట్టడం చేతకాదు కాని కూలగొట్టమంటే లక్ష ఇళ్లయినా కూలగొడతాడు.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి






LISTEN

కల్యాణదుర్గంలో జేసీ ప్రజాప్రతినిధులను నిలబెట్టి మంత్రి పెద్దిరెడ్డి ఒక్కరే కూర్చున్నారని ఆరోపిస్తూ ఫొటోను చూపుతున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

వేడుక

## టిడిపి 'గ్రాండ్ క్రిస్మస్' గోడ పత్రిక ఆవిష్కరణ

తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'గ్రాండ్ క్రిస్మస్' గోడ పత్రికను మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో క్రైస్తవులకు చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఈ నెల 20న విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే గ్రాండ్ క్రిస్మస్ వేడుకనును విజయవంవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసిపి చేస్తున్న దారుణాలను బయటపెట్టి, క్రిస్టియన్ మైనాలటీ భూములను కాపాడేందుకు సర్వ శక్తులు ఒడ్డాలని, పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఉరుకుటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దగా ప్రభుత్వం

# అడుగడుగునా రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

### తేమ శాతం కేవలం ఆర్బీకేలే నిర్ణయించాలి మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ డిమాండ్

జగన్ సిఎం అయ్యాక అడుగడునా నష్టపోయే ఒకే ఒక్క వ్యక్తి రైతని మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ అన్నారు. మాండూస తుపాన్ ప్రభావంతో గుడ్లవల్లేరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వానలకు తడిచిపోయిన పంట పొలాలను, అరబెట్టిన ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతాంగం చాలా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుంది. ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని ధాన్యం పండించిన రైతుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, మద్దతు ధరకే ధాన్యాన్ని కొంటామని చెప్పి అడుగడునా రైతులను మోసం చేస్తుందన్నారు. ఆర్బీకేల ద్వారా 17శాతం తేమ శాతాన్ని చూపించి, రైస్ మిల్లులు మరో 17 శాతం తేమా శాతం చూపిస్తున్నారన్నారు. వీరిద్దరిలో ఎవరిని నమ్మాలో తెలియని స్థితిలో రైతు ఉన్నారని మండిపడ్డారు. ధాన్యం సరిగా లేదని, రాళ్లు ఉన్నాయని రైతుకు వచ్చి ధరలో కోత విధించడం దారుణమన్నారు. కేవలం ఆర్బీకే కేంద్రంలోనే తేమా శాతం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత దయనీయ స్థితిలో రైతులు ఉన్నారన్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలబడాల్సిన ప్రభుత్వం అడుగడునా దగా చేస్తోందని విమర్శించారు. భారతదేశం వ్యవసాయం మీద ఆధారపడిన దేశం రైతే రాజు అలాంటి రాజు నేడు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్య చేసుకునే స్థితిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు కమిటీ అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాస రెడ్డి, గుడివాడ ఇంచార్జ్ రావి వెంకటేశ్వర్ రావు, మచిలీపట్నం పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మరియు రాష్ట్ర తెలుగు రైతు కమిటీ సభ్యులు మరియు స్థానిక రైతులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రైతుకు భరోసా

## న్యాయం జరిగేలా చూస్తా: ధూళిపాళ్ల

మండూస్ తుపాను ప్రభావం వల్ల పొన్నూరు మండలంలోని నీట మునిగి దెబ్బతిన్న వరి పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని అన్నారు. వడ్డిముక్కల నిడుబ్రోలు, వల్లభరావుపాలెం, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో ఆయన పర్యటించారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.



ఆగ్రహం

## న్యాయం జరిగే వరకు పోరాటం: ఆనందబాబు

నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు టిడిపి పోరాటం చేస్తుందని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తెలిపారు. మాండూస్ తుపాను ప్రభావంతో చుండూరు, అమృతలూరు మండలాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా తుపానులతో నష్ట పోతున్నామని, ప్రభుత్వం ఆదుకోవడం లేదని రైతన్నలు ఆవేదన చెందారు. ఈ మూడున్నరేళ్లలో మంత్రి మేరుగ నాగార్జున ఆలపాడు వైపు కన్నెత్తి కూడా చూడలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి: ఆలపాటి

తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర డిమాండ్ చేశారు. తెనాలి మండలం కొలకలూరు పరిధిలోని హాఫ్‌పేట గ్రామంలో మంగళవారం దెబ్బతిన్న పంట పొలాలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. అకాల వర్షాల వల్ల చేతి కంది వచ్చిన పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తడిచిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మను ఆలపాటి కోరారు.



LISTEN

వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజా, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1946



మాజీ ఎంపీ సంజయ్‌గాంధీ జయంతి. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిన్న కుమారుడు. అమేథీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.




# చైతన్యరథం

బుధవారం, 14 డిసెంబర్ 2022




ఎన్‌టి రామారావు



1989 ఎన్నికలకు ముందు నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో నాయకులకు దిశానిర్దేశం చేస్తున్న టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు

## అడ్డగోలుగా పేదల ఇళ్ల నిర్మాణం

ప్రజలకు ఐదు లక్షల ఇళ్లు కట్టిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. దీనిపై కేంద్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మంజూరు చేసిన గృహాలలో నాలుగో వంతు కట్టారని అసహనం వ్యక్తం చేసింది. 1.40 లక్షల ఇళ్ల నిర్మాణం ఎందుకు ప్రారంభించలేదని నిలదీసింది. గతంలో జిల్లాలకు మంజూరు చేసిన 80వేల ఇళ్లను రద్దు చేసి ఇతర ప్రాంతాల్లో మంజూరు చేయాలన్న ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించిన కమిటీ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది. గదుల కొలతలు జాతీయ భవనాల కోడ్ నిబంధనలు ప్రకారం ఉండాలి. ఏపీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని, ఇలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించింది. కొన్నిచోట్ల రెండు గదులు కాకుండా 18.01 చదరపు మీటర్ల గల ఒకే హాలు నిర్మిస్తున్నట్టు గుర్తించామని కేంద్రం తెలిపింది. ఇది కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధమని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్దేశించింది. ఇళ్ల కోసం రాష్ట్రానికి కేటాయించిన రూ.463 కోట్లు ఖర్చు పెట్టనే లేదని ఆక్షేపించింది. ఖర్చు పెట్టామని చెబుతున్న రూ.145 కోట్లకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను అత్యవసరంగా సమర్పించాలని ఆదేశించింది. పట్టణ గృహ నిర్మాణం కింద కేటాయించిన నిధుల్లో మిగిలిన రూ. 52.08 కోట్లను తక్షణమే తిరిగి పంపాలని ఆదేశించింది. ఈ పథకం కింద నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు కేటాయించలేదని కేంద్రం ప్రశ్నల వర్షం కురిపించింది.

## ఇసుక హామీ భూస్థాపితం

ప్రజలకు ఇసుక కష్టాలు లేకుండా చేస్తానని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చి మూడున్నరేళ్ళు గడిచిన, ఆ హామీ ఇంకా గాలిలోనే చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం ఇసుక బంగారమైపోయి ప్రజలకు చుక్కలు చూపిస్తూనే ఉంది. గతంలో లారీ ఇసుక ధర రూ.8 వేలు ఉంటే ప్రస్తుతానికి రూ.35 వేల పైచిలుకు పలుకుతుంది. గతంలో ఆన్‌లైన్‌లో దొరికే ఇసుక ఇప్పుడు అందుబాటులో లేకుండానే పోయింది. భవన నిర్మాణదారులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇసుక రాష్ట్ర సరిహద్దులు దాటనివ్వమంటూ సీఎం చేసిన శపథాలు ఉత్త మాటలుగా మిగిలిపోయాయి. రోజూ రాష్ట్రం నుంచి రూ.కోట్ల విలువైన ఇసుక సరిహద్దులు దాటి వెళ్లిపోతూ వైసిపి నేతల ఖజానాలు నింపుతూనే ఉంది.

## తెలుగుదేశం విజయం ఆంధ్రప్రదేశ్‌కు అనివార్యం




ఎస్.ఎస్.ప్రసాద్

తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం కీలక పరిణామ క్రమంలో వున్నది. పార్టీ చరిత్రలో మరో మలుపునకు చేరువైంది. దాదాపు నాలుగు దశాబ్దాల పార్టీ చరిత్రలో ఎన్నో ఉత్థాన పతనాలను ఎదుర్కొన్నది. సాధారణంగా ఎన్నికలలో విజయం కోసం రాజకీయ పార్టీలు తహతహలాడుతుంటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం విజయం కోసం రాజకీయాలతో ఏమాత్రం సంబంధం లేని సామాన్య ప్రజానీకం, ఒక విధంగా చెప్పాలంటే రాష్ట్రమే ఎదురు చూస్తోంది. ఇది రాష్ట్ర రాజకీయ యవనికపై సరికొత్త పరిణామం. పార్టీ ఆవిర్భావం 1982



లోనే జరిగినా, ప్రస్తుత పరిస్థితుల్లో 2019కి ముందు, తర్వాతగా పార్టీని నిర్వచించాల్సిన పరిస్థితి నెలకొని వున్నది. పార్టీ అధినేత చంద్రబాబు పార్టీకి నూతన సొబగులు అద్దుతున్నారు. సీనియారిటీ ఒక్కటే పార్టీని పునరుజ్జీవింపచేయలేదని తలపోస్తున్నట్టు అవగతమవుతున్నది. ఆ దృష్టితోనే పార్టీలో సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటూ యువ రక్తాన్ని నింపే విధంగా ప్రణాళిక రచిస్తున్నారు. పార్టీని మరో నాలుగు దశాబ్దాల పాటు తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలన్న తపన ఆయనలో కనబడుతోంది. విమర్శలలో వాడీవేడి, కార్యాచరణలో దూకుడు, వంటి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ మనుగడకు అది అనివార్యమే. పార్టీలో క్షేత్రస్థాయి కార్యకర్తలు సరిగ్గా ఈ పరిణామాన్నే కోరుకుంటున్నారు. చంద్రబాబు ధృఢ వైఖరి పార్టీ శ్రేణులలో మనోస్థైర్యాన్ని పెంపొందిస్తోంది. ఎంత పెద్ద నాయకుడినైనా పోరాట పటిమ లేకపోతే ఉపేక్షించే పరిస్థితి తెలుగుదేశంలో కనిపించటం లేదు. నాయకులతో నిమిత్తం లేకుండా పార్టీ కార్యకర్తలే వీధుల్లోకి వచ్చి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారు. వివిధ వర్గాలలో ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతతో పాటు టీడీపిని తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్న తపన కనపడుతున్నది. అందుకు ప్రస్తుత పరిణామాలే సంకేతం.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇది రివర్స్‌గేర్ ప్రభుత్వం. జగన్ సీఎం పగ్గాలు చేపట్టిన దగ్గర నుంది లక్షా 72వేల కోట్ల రూపాయల పెట్టుబడులు మన రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'.
- కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జాతీయ అధికార ప్రతినిధి

## ఏమన్నారంటే



### జగన్ నిర్ణయాలతో విద్యుత్ రంగానికి తీవ్ర నష్టం: పయ్యావుల

సీఎం జగన్ నిర్ణయాలతో విద్యుత్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. అన్నిరాష్ట్రాలు తిరస్కరించిన సెకీ టెండర్లను ఏపి మాత్రమే ఖరారు చేసిందన్నారు. ఎపిలో అందుబాటులో ఉన్న విండ్ ఎనర్జీని నిలిపివేసి, ప్రైవేట్ సంస్థల దగ్గర అధిక రేటుకు విద్యుత్ కొన్నారని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. జగన్ తప్పుడు నిర్ణయంతో ప్రజలు అధిక బిల్లులు చెల్లించాల్సి వచ్చిందన్నారు. జగన్ సన్నిహితులకు పంప్డ్ స్టోరేజ్ విధానంలో ఆస్తులు కట్టబెట్టారన్నారు. కేంద్రం ఆదేశాలకు, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా పంప్డ్ స్టోరేజ్ ఒప్పందాలు, కేటాయింపులున్నాయన్నారు.



### ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం: అశోక్‌బాబు

ఈ క్యాలెండర్ ఇయర్‌లో ఇప్పటి వరకు సరిగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదంటే జగన్ చేతకాని తనమే అని ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. రాజకీయనాయకులు జీతం విలువేంటో తెలిసి ఉండకపోవచ్చు కానీ ఉద్యోగస్తుడికి జీతం విలువేంటో బాగా తెలుసన్నారు. 13వ తేదీ వచ్చిన ఇప్పటి వరకు జీతాలు, పెన్షన్లు రాలేదంటే కేవలం జగన్ ఉద్యోగస్తులు మీద కక్ష సాధిస్తున్నారన్నారు. కొన్ని రాష్ట్రాలు, దేశాల్లో ఉద్యోగస్తులకు జీతం లేట్ అయితే క్షమాపణ చెబుతాయి కానీ ఇక్కడ ప్రభుత్వం దగ్గర ఏ సమాచారం లేదన్నారు. ఉద్యోగస్తులు ఎవరి కాళ్లు పట్టుకోనవసరం లేదన్నారు. వారి స్వశక్తిమీదే ఉద్యోగంలో చేరారన్నారు.



### బిసిలను అవమానించడానికే వైసిపి సమీక్షలు: కాల్వ

బిసిలను అవమానించడానికి, దళితులను ఏడిపించడానికే వైసిపి సమీక్షలు నిర్వహింస్తోందని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. రెడ్ల నాయకత్వంలోనే వైసిపి సమీక్షలు జరిగాయన్నారు. కళ్యాణదుర్గంలో కనీస నైతికత మరిచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుర్చీలో కూర్చుంటే బిసి ప్రజా ప్రతినిధులు నిలుచున్నారని మండిపడ్డారు. ఎంపీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా అధ్యక్షుడు నిలుచుంటే పెద్దిరెడ్డి రెడ్డి దర్బార్ చూపించారని విమర్శించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అగ్రవర్ణ దుర అహంకారం, ఫాసిస్టు ధోరణితో ప్రవర్తించారన్నారు.



### అనంతబాబును రక్షించిన జగన్ దళిత ద్రోహి: బిటి


ఎమ్మెల్సీ అనంతబాబును రక్షించిన జగన్ దళిత ద్రోహి అని బిటి నాయుడు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హత్య దళితుడు సుబ్రహ్మణ్యంను అతి కిరాతకంగా హత్య చేసి, డెడ్ బాడీ ఇంటికి పార్సిల్ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ విషయంలో ప్రభుత్వం ఆది నంచి విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉందన్నారు. జగన్ హయాంలో ఈ రాష్ట్రం క్రైమ్‌రేట్‌లో టాప్ 8లో ఉందన్నారు. ప్రతిపక్షాలు ఏదైనా చేస్తే ఒక్కరోజులోనే చార్జీషీట్ వేసే ప్రభుత్వం అనంతబాబు బెయిల్ విషయంలో హత్య జరిగి 90 రోజులు గడిచిన చార్జీషీట్ ఎందుకు దాఖలు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు.

## ఇదేం ఖర్మ




LISTEN

చంద్రబాబు హయాంలో బిసి జనగణన కోసం తీర్మానం చేసి ఢిల్లీకి పంపితే, జగన్ పాలనలో 28 సార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్కసారీ అడుగలేదు 'ఇదేం ఖర్మ'.




LISTEN

'ఇదేం ఖర్మ' స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగ పదవులు రద్దు చేసిన జగన్ సీఎంగా కొనసాగే అర్హత లేదు. బిసిలపై ప్రభుత్వం వివక్ష చూపిస్తోంది.

# ముంచిన 'మండూస్'

## కబుర్లతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం




రాష్ట్రంలో మాండూస్ తుపాను తీవ్ర కలకలం రేపింది. రాష్ట్రంలోని సగం జిల్లాల్లో పంటలు నీట మునిగిపోయాయి. మరో మూడు, నాలుగు వారాల్లో పంటను దక్కించుకుందామనుకున్న రైతన్నలు చేలో తడిసిన పంటను చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్‌ఆర్ జిల్లాల్లో విపరీతంగా వర్షం పడింది. ఆయా జిల్లాల్లో పంటను నీట మునిగాయి. దీంతో రైతులు అయోమయ స్థితిలో పడ్డారు. నాగటి చాళ్లలో స్వేద బందువులను చిందించి సేద్యం చేసిన పంట చేతికి వచ్చిన తరుణంలో తుపాన్ రూపంలో వరుణుడు నీటి పాలు చేశాడని రైతులు కన్నీరు పెడుతున్నారు. తీవ్రస్థాయిలో వీచిన ఈదురు గాలులకు కోతకు వచ్చిన పంట నేలవాలి నీటిలో నానుతుండగా కోత కోసిన పనల రూపంలో ఉన్న పంట వర్షపు నీటిలో తేలియాడుతున్నాయి. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. కనీసం పంటకు పెట్టిన పెట్టుబడుల సైతం రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మాత్రం నామమాత్రపు సాయం అందించి చేతులు దులుపుకుంటుంది. తుపానులో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

పాలకూరలో పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఆరోగ్యకరమైన బెనిఫిట్స్ ఉన్నాయి. రోగనిరోధకశక్తి పెరుగుదలకు, ఎముకలపుష్టికి ఎంతగానో సహాయపడుతుంది. పాలకూరను మహిళల సూపర్‌ఫుడ్ అని కూడా పిలుస్తుంటారు.



# వైకల్యాన్ని ఓడించింది



ఆమెది అందమైన రూపం. కళ్లతోనే నవరసాలను ఒలికిస్తుంది. కానీ పుట్టుకతో మూగ, చెవిటి. వైకల్యం ఎన్ని అడ్డంకుల్ని సృష్టించినా సంకల్పమే తనని విజయం వైపు నడిపించింది. తన అడుగులు మరికొందరికి దారిచూపాలనే తాపత్రయంతో ఎందరు నిరుత్సాహపరిచినా, పట్టుదలతో అడుగులు వేసింది. డాన్స్‌తో మొదలై మోడల్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన 'మిస్ డెఫ్ ఇంటర్నేషనల్-22' పోటీల్లో పాల్గొని మొదటి రన్నరప్‌గా నిలిచింది వరంగల్‌లోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన సరిత ముసుకు. సంభాషణ అంతా సైగలు, సంజ్ఞలతోనే. వరంగల్‌లోనే బధిరుల పాఠశాలలో పదో తరగతి చదివింది. ఇంటర్‌లో నృత్యంపై పట్టు సాధించింది. ఓ టీవీ రియాల్టీ షోలో నాలుగో స్థానం రావడంతో తనలో ధైర్యాన్ని నింపింది. మోడలింగ్‌పై అభిరుచితో ఇంట్లోనే క్యాట్‌వ్యాక్, హావభావాలపై పట్టు తెచ్చుకుంది. 'మిస్టర్ అండ్ మిస్ ఇండియా 2017' పోటీల్లో పాల్గొని 'వ్యూయర్స్ ఛాయిస్ మిస్ ఇండియా తెలంగాణ' టైటిల్‌ని అందుకుంది. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన మిస్టర్ అండ్ మిస్ డెఫ్ ఇంటర్నేషనల్-2022 పోటీల్లో భారత్ తరుపున పాల్గొని తుది పోటీల్లో మొదటి రన్నరప్‌గా నిలిచింది.

### వాస్తవాలు

'నాలాంటి వారూ ఇలాంటి అవకాశాలను అందుకోవచ్చని తెలియజెప్పినందుకు సంతోషంగా ఉంది. మోడలింగ్‌లో మరింత రాణించాలి. హైదరాబాద్‌లో హోర్డింగ్‌ల మీద నా ఫొటోలు చూసుకోవాలని ఉంది.'

– సరిత



### ప్రశ్న-సమాధానం

## అవాంఛిత రోమాలు ఎలా తొలగించాలి?

మహిళలు ఆసక్తి చూపించేది తమ అందం పైనే. అందరిలో తానే అందంగా కనబడాలని అనుకుంటారు. ఎంత అందంగా ఉన్నా, ముఖంపై వెంట్రుకలు ఉంటే అవి వారి అందాన్ని తగ్గిస్తాయి. కొంతమందికి పెదవులపై అవాంఛిత రోమాలు ఉండటంతో చాలా గిల్టీగా ఫీలవుతారు. అవాంఛిత రోమాలు ఉన్నట్లయితే మీ అందమైన ముఖాన్ని దాచి వేయకుండా సహజ పద్ధతిలోనే వాటిని తొలగించుకోవచ్చు. ఒక చెంచా పసుపు, శనగపిండి, బియ్యం పిండిలో పాలు కలిపి, ఆ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలపై అప్లై చేసి 20 నిమిషాల తర్వాత మృదువుగా మర్దన చేసి శుభ్రంగా కడిగివేయాలి. ఇలా వారానికి ఒకటి లేదా రెండుసార్లు చేస్తే అవాంఛి రోమాలు తగ్గుతాయి.

## బాలింతల కోసం బలవర్ధకమైన ఆహారం

### హెల్దీ ఫుడ్

గర్భంతో ఉన్నప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండే మహిళలు డెలివరీ తర్వాత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం మానేస్తుంటారు. కానీ, అలా చేయడం వల్ల అనేక సమస్యలు ఎదర్కోవాల్సి వస్తుంది. వాస్తవానికి గర్భిణి కంటే బాలింతకే పౌష్టికాహారం ఇవ్వాలి. అప్పుడే వారు ఆరోగ్యంగా, బలంగా ఉంటారు. సాధారణంగా బాలింతల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఖర్జూరాలు, డ్రై ఫ్రూట్స్, తేనే, బెల్లం, బీట్‌రూట్, క్యారెట్ తీసుకోవాలి. వీటివల్ల రక్తవృద్ధి జరుగుతుంది. మరియు ఇనుము అధికంగా ఉంటే ఓట్స్‌ను కూడా డైట్‌లో చేర్చుకోవాలి. తద్వారా రక్తహీనత తగ్గడంతోపాటు అలసట, నీరసం రాకుండా ఉంటుంది. పచ్చిబొప్పాయి తీసుకోవడం వల్ల బాలింతలకు బోలెడన్ని పోషకాలు లభిస్తాయి. అదే సమయంలో పిల్లలకు సరిపడా పాలువృద్ధి చెందేలా చేస్తుంది. వెల్లుల్లి బాలింతల్లో పాలు పెరిగేందుకు, రోగ నిరోధకశక్తిని బలపడేలా చేస్తుంది. కాబట్టి వెల్లుల్లిని ఖచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలి. ఇక ప్రతిరోజు పాలు, పెరుగు, మజ్జిగ తప్పనిసరిగా తీసుకోవాలి. వీటివల్ల బాలింతలకు కాల్షియం, ఏ, డీ విటమిన్స్ లభిస్తాయి.



### హెల్ప్ డెస్క్

## సిజేరియన్ తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఈ రోజుల్లో సహజ కాన్పు ఊసేలేదు. తల్లి, బిడ్డ ఆరోగ్యంపై రిస్క్ లేకుండా ఉండేందుకు కొందరికి, అత్యవసర పరిస్థితుల్లో కొంతమందికి సిజేరియన్ చేయక తప్పడం లేదు. అయితే సిజేరియన్ తర్వాత ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి అనే దానిపై బాలింతలకు పెద్దగా అవగాహన లేదు. సిజేరియన్ తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే తల్లి, శిశువుకు అనారోగ్యం తప్పదంటున్నారు ప్రసూతి వైద్య నిపుణులు. సిజేరియన్ తర్వాత కుట్లు వేస్తారు. ఈ కుట్లు శరీరంలో కలిసిపోవడానికి కొన్నిరోజులు సమయం పడుతుంది. అలాగే సర్జరీ జరిగిన భాగాన్ని తడితగలకుండా జాగ్రత్తపడాలి. సర్జరీ తర్వాత పొట్టపై ఒత్తిడి పెంచే, బిగుతుగా ఉండే జీన్స్, లెగ్గింగ్స్ వేసుకోకూడదని, సిజేరియన్ తర్వాత మూడు నెలలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

1962లో భారత్ భూభాగాన్ని చైనా ఆక్రమించింది. చైనా రాయబార కార్యాలయం నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు అందాయి. ప్రస్తుతం చైనా అంగుళం కూడా ఆక్రమించలేదు.

-అమిత్ షా, కేంద్ర హోం మంత్రి





# చైనా జోరును భారత్ సైన్యం ధైర్యంగా అడ్డుకుంది: రాజ్‌నాథ్

అరుణాచల్‌లోని యాంగ్ట్సే ప్రాంతంలో సరిహద్దును మార్చేందుకు ఏకపక్షంగా చేస్తున్న చైనా ప్రయత్నాలను భారత సైన్యం ధైర్యంగా అడ్డుకుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.ముఖాముఖిలో భారత సైనికులు ఎవరూ చనిపోలేదని, తీవ్రంగా గాయపడలేదని లోక్‌సభలో ఒక ప్రకటనలో రాజ్‌నాథ్ తెలిపారు. మన భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన చైనా యత్నాలను ధీటుగా భారత సైన్యం ఎదుర్కొని, వారిని వెనక్కి పంపడంలో సఫలీకృతమైందని తెలిపారు. ఎదురుకాల్పుల్లో ఇరువైపులకు చెందిన కొంతమంది సైనికులు గాయపడ్డారని రక్షణ మంత్రి చెప్పారు. మన ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు మన బలగాలు పూర్తిగా కట్టుబడి ఉన్నాయని, దానికి వ్యతిరేకంగా జరిగే ప్రయత్నాలను నిరోధించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని సభకు ఆయన హామీ ఇచ్చారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని, సరిహద్దులో శాంతిని కాపాడాలని చైనాను కోరుతున్నామని ఆయన చెప్పారు. 'మన సైనికుల ధైర్య ప్రయత్నానికి మద్దతుగా ఈ సభ ఐక్యంగా నిలుస్తుందని నాకు నమ్మకం ఉం'దని అన్నారు. తవాంగ్ ఘటనపై రక్షణ మంత్రిని వివరణ కోరగా, వివిధ ప్రతిపక్ష సభ్యులు తమను మాట్లాడనివ్వడం లేదని ఆరోపిస్తూ లోక్‌సభలో గందరగోళం సృష్టించారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. విపక్ష సభ్యుల్లో కాంగ్రెస్, ఎన్సీపీ, డీఎంకే, ఏఐఏడీఎంకే సభ్యులున్నారు.

నేరం

## అశ్లీల వీడియో కేసులో రాజ్ కుంద్రాకు బెయిల్

అశ్లీల వీడియోలు పంపిణీ ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కేసులో వ్యాపారవేత్త రాజ్ కుంద్రా, నటీనటులు షెర్లిన్ చోప్రా, పూనమ్ పాండే సహా ఇతరులకు సుప్రీంకోర్టు మంగళవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం విచారణ చేసింది.



ప్రజల కోసం

## ఢిల్లీలో ఉచితంగా 450 రకాల వైద్య సేవలు

ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం జనవరి 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో 450 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించనుంది. ప్రస్తుతం ఢిల్లీ ప్రభుత్వం 212 వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తోంది. మరో 238 పరీక్షలను ఉచితంగా చేయడానికి ప్రతిపాదనలను ఆమోదించారు.



మోసం

## వ్యాపారికి నకిలీ సిబిఐ టోకరా

కోల్‌కతాలో నకిలీ సీబీఐ అధికారులు దాదాపు 30 లక్షల రూపాయలు దోచుకున్నారు. సిబిఐ అధికారులమంటూ భవానీపూర్ వ్యాపారి సురేశ్ వాధ్వా ఇంటికి సీబీఐ వెళ్లారు. ఇంట్లోని వారిని బెదిరించి సోదాలు చేశారు. రూ.30 లక్షలు, నగలు ఎత్తుకెళ్లారు. మూడు వాహనాల్లో ఆరు లేదా ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు విచారణలో తేలింది.

ఆగ్రహం

## పిఒకెను సందర్శించిన ఓఐసి సెక్రటరీ జనరల్ హిస్సేన్‌పై భారత్ ధ్వజం



పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) సెక్రటరీ జనరల్ హిస్సేన్ బ్రహ్మా తాహా పర్యటనను, జమ్మూ కశ్మీర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను భారతదేశం మంగళవారం తీవ్రంగా ఖండించింది. ఓఐసీ సెక్రటరీ జనరల్ హిస్సేన్ బ్రహ్మా తాహా పోక్ పర్యటనపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి తీవ్రంగా స్పందించారు. ఓఐసీ, దాని సెక్రటరీ జనరల్ భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. తాహా డిసెంబర్ 10-12 మధ్య మూడు రోజుల పాకిస్థాన్ పర్యటనలో ఉన్నారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది.

నిరసన

## ఒడిశాలో విధ్వంసం: లాయర్లు అరెస్టు

ఒడిశాలోని సంబల్‌పూర్‌లో జిల్లా కోర్టు ఆవరణలో విధ్వంసానికి పాల్పడ్డారనే ఆరోపణలపై మొత్తం 14 మంది న్యాయవాదులను అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. జిల్లాలో ఒరిస్సా హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయని సంబల్‌పూర్ పోలీస్ సూపరింటెండెంట్ బి గంగాధర్ తెలిపారు. జిల్లా జడ్జి ఛాంబర్‌లో విధ్వంసానికి పాల్పడినందుకు 14 మంది న్యాయవాదులను అరెస్టు చేశారు.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19, ఫ్లూ, శ్వాసకోశ వ్యాధి వైరస్‌లు, ఇతర వ్యాధికారకాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. వాటి నుంచి రక్షణకు పౌరులు స్వీయ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.
- మారియా వాన్ ఖేర్ఖోవ్, డబ్ల్యూహెచ్‌వో టెక్నికల్ హెడ్





LISTEN

ఖతార్‌తో నెరిపిన వ్యవహారాల్లో యూరోపియన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎవాకైలీ ముడుపులు స్వీకరించారన్న ఆరోపణలు యూరప్ విశ్వసనీయతను దెబ్బతీశాయి.

## ఈయూ విశ్వసనీయతపై మరక, ఎవా కైలీపై ముడుపుల ఆరోపణ

యూరోపియన్ యూనియన్ (ఈయూ) విశ్వసనీయతపై మరక ఏర్పడింది. ఈయూ ఉపాధ్యక్షురాలు గ్రీకు సోషలిస్ట్ ఎవా కైలీపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆమె పదవికి రాజీనామా సమర్పించాల్సి వచ్చింది. ఖతార్‌తో నెరిపిన వ్యవహారాల్లో ఆమెపై వచ్చిన ముడుపుల ఆరోపణలపై ఇతర ఈయూ ప్రతినిధులు మంగళవారం చర్చించారు. ఆమె గ్రీకు నుంచి నగదు, ముడుపులు స్వీకరించారనే అభియోగం ఉంది. బెల్జియంలో గత వారాంతంలో అరెస్టు చేసి అభియోగాలు మోపిన నలుగురిలో ఒకరి ఆస్తులను గ్రీస్ సోమవారం స్తంభింపజేసింది. వివరణకు కైలీ కార్యాలయం స్పందించలేదు. ఎలాంటి తప్పు చేయలేదని ఖతార్ ఖండించింది. కైలీని యూరోపియన్ పార్లమెంట్ విధుల నుంచి సస్పెండ్ చేసింది. గ్రీక్ సోషలిస్ట్ పార్టీ ఆమెను పదవుల నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. బ్రస్సెల్స్‌లో తన సహచరులతో సాధారణ సమావేశానికి వచ్చినప్పుడు జర్మనీ విదేశాంగ మంత్రి అన్నలెనా బేర్‌బాక్ మాట్లాడారు. ఇది నమ్మశక్యం కాని ఘటనని, పూర్తిగా దీనిపై విచారణ జరపాల్సి ఉందని, ఇది యూరప్ విశ్వసనీయతకు సంబంధించినదని వ్యాఖ్యానించారు. బ్రస్సెల్స్‌లో తమ ప్రభావాన్ని తగ్గించేందుకు గల్ఫ్ దేశం ప్రయత్నిస్తోందని తాము నెలల తరబడి అనుమానిస్తున్నామని బెల్జియన్ ప్రాసిక్యూటర్లు చెప్పారు. దుష్ప్రవర్తన ఆరోపణలను ఖతార్ అధికారి ఖండించారు. నవంబర్ 21న పార్లమెంట్ ప్రసంగంలో ఖతార్ వ్యతిరేకులపై కైలీ విరుచుకుపడ్డారు. శక్తితో కూడిన గల్ఫ్ దేశం కార్మిక హక్కులు కాపాడడంలో అగ్రగామి అని పేర్కొన్నారు.

ఇక..చాలు

### ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపండి: రష్యాకు జర్మనీ పిలుపు

ఉక్రెయిన్‌లో క్రెమ్లిన్ యుద్ధాన్ని ముగిస్తేనే జర్మనీ-రష్యా మధ్య ఆర్థిక సహకారం మళ్లీ సాధ్యమవుతుందని జర్మనీ ఛాన్స్‌లర్ ఓలాఫ్ షోల్జ్ అన్నారు. ఉక్రెయిన్ నుంచి దళాలను ఉపసంహరించుకుని కైవ్‌తో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునే వరకు రష్యాపై ఆంక్షలను పశ్చిమ దేశాలు ఎత్తేయవన్నారు.



అమానుషం..

### మరో బహిరంగ ఉరి

ఇరాన్‌లో దైవ పరిపాలనను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నిరసనల్లో ఇద్దరిని చంపిన కేసులో దోషిగా తేలిన రెండో ఖైదీ మజిద్రెజా రహ్నావార్డ్‌ను ప్రభుత్వం ఉరి తీసింది. భద్రతా దళాలు నిరసనకారులను చంపాయన్న కోపంతో ఇద్దరు పారా మిలిటరీ దళ సభ్యులను కత్తితో పొడిచి చంపాడు. ఇది జరిగిన నెలలోపే రహ్నావార్డ్‌కు ఉరిశిక్ష అమలు చేశారు. క్లోజ్డ్ డోర్ విచారణలో డజను మందికి ఇప్పటికే మరణ శిక్ష విధించారని తెలుస్తోంది.

### హొటల్‌పై ఉగ్రదాడి

కాబూల్‌లో ప్రముఖ హొటల్‌పై ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ జరిపిన సాయుధ దాడిలో 21 మంది మృతి చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. భద్రతాదళాల ఎదురుకాల్పుల్లో ముగ్గురు ముష్కరులు మరణించారు. హొటల్‌కు తరచుగా చైనా రాయబార అధికారులు, పెద్దపెద్ద వ్యాపారవేత్తలు వస్తుంటారు. పేలుడు పదార్థాలు, చేతి బాంబులతో దుండగులు దాడి చేశారు. ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ప్రకటించింది.



పాకిస్థాన్ అభివృద్ధి కోసం విభేదాలను పక్కన పెట్టి కలిసి పనిచేద్దామని మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రధాని షెహబాజ్ స్నేహహస్తం అందించారు. 'దేశం కోసం విభేదాలను పక్కన పెట్టి వంద అడుగులు ముందుకు వేయువచ్చు' అని షరీఫ్ పేర్కొన్నారు. పీటీఐ పార్టీకి చెందిన దీనిపై ఆరిఫ్ అల్వీని ఆర్థిక మంత్రి ఇషాక్‌దార్ కలిశారన్నారు.

ప్రతిపాదన

### జపాన్‌లో జననాల రేటు పెంపునకు ఆర్థిక సాయం

జపాన్‌లో తగ్గుముఖం పడుతున్న జననాల రేటును పెంచేందుకు మరింత ఆర్థిక సాయాన్ని అందించాలని ప్రయత్నిస్తున్నారు. బిడ్డ పుట్టిన తర్వాత తల్లిదండ్రులకు ప్రస్తుతం 4,20,000 యెన్‌ల (రూ. 2,52,338) శిశుజననం, శిశు సంరక్షణ కింద గ్రాంట్ అందిస్తున్నారు. 500,000 యెన్లకు(రూ. 3,00,402) పెంచాలని ఆరోగ్య, కార్మిక, సంక్షేమ మంత్రి కట్సునోబు కటో ప్రతిపాదించారు. దీనిపై ప్రధాని ఫుమియో కిషిడాతో చర్చించారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్‌తో యానిమల్ సీక్వెన్స్‌ని షూట్ చేస్తున్నప్పుడు మేమంతా నిద్రలేని రాత్రులు గడిపాం. ఎందుకంటే అవి రాత్రి సమయంలోనే చిత్రీకరించాల్సిన సన్నివేశాలు కాబట్టి..'

- రాజమౌళి, దర్శకుడు





**3** ప్రపంచ సినీప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'అవతార్-2' మరో మూడురోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## క్యారెక్టర్ కోసం అంత కష్టపడడం ఆయనకే సాధ్యమైంది

కమల్‌హాసన్ నటిస్తున్న 'ఇండియన్ 2'లో రకుల్ ప్రీత్‌సింగ్ ఒక హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చెన్నైలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. సెట్‌లో కమల్ పనితీరు చూసి ఆశ్చర్యాన్ని వ్యక్త చేసింది ఈ భామ. 'కమల్ సెట్‌లో ఉదయం 5 గంటలకే అడుగుపెడతారు. గెటప్ కోసం 5 గంటలు మేకప్ వేసుకుంటారు. దాన్ని తొలగించేందుకు మరో రెండు గంటలు పడుతుంది. ఉదయం పది గంటలకు కెమెరా ముందు సిద్ధమవుతారు. ఐదు గంటలు క్యారెక్టర్ కోసం సిద్ధమవడం అంత సులువు కాదు. నటనకు ఇంతగా అంకితమయ్యే మరొకరిని చూడలేదు. 60 ఏండ్లకు పైగా కమల్ సినిమా రంగంలోనే ఉన్నారు. ఆయన జీవితాన్ని వెండితెరకు అంకితం చేశారు' అని చెప్పింది.



## అవతార్-2 మాటల రచయితగా అవసరాల శ్రీనివాస్

అవతార్-2 సినిమా డిసెంబర్ 16న ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 160 దేశాల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ మూవీ తెలుగులోనూ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు తెలుగులో అవసరాల శ్రీనివాస్ మాటలు అందించాడట. నటుడిగా, దర్శకుడిగా అవసరాల టాలీవుడ్‌కు సుపరిచితమే. కాగా శ్రీనివాస్‌కు అవతార్ సినిమాకు డైలాగ్స్ రాసే అవకాశం రావడం విశేషం అనే చెప్పాలి. 'బ్రహ్మాస్త్ర' తెలుగు వెర్షన్‌కు ఆయనే మాటలు రాశాడు. ఈయన డైలాగ్స్ మన దగ్గరి వాళ్ళతో మాట్లాడే విధంగా ఉంటాయి. అవతార్‌కు కూడా అదేవిధంగా రాసి ప్రేక్షకులను మెప్పిస్తాడని పలువురు నెటిజన్‌లు కామెంట్స్ చేస్తున్నాడు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ నెల 14న జరగనుంది.

# చివరి దశకు ఫిఫా ప్రపంచకప్ గోల్డెన్ బూట్ రేసులో ఎవరెవరు?



## నేటి నుంచే రంజీ ట్రోఫీ.. సీనియర్లు, కుర్రాళ్లకు గోల్డెన్ చాన్స్

ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. టీమిండియాలో చోటు కోల్పోయిన సీనియర్లకు.. భారత జట్టుకు ఆడాలని తహతహలాడుతున్న కుర్రాళ్లకు ఈ టోర్నీ గోల్డెన్ చాన్స్. కరోనా కారణంగా గత రెండేళ్లు కళ తప్పిన ఈ టోర్నీ ఈసారి పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నారు. టైటిల్ కోసం సుదీర్ఘ నిరీక్షణ సాగిస్తోన్న ముంబైతో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, సౌరాష్ట్ర, విదర్భ, ఢిల్లీ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నాయి.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x బంగ్లాదేశ్
(ఉ.9.00 నుంచి)



ఖతార్ వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోటీలు ఘనంగా జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ టోర్నీలో ఇంకా నాలుగు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో గోల్డెన్ బూట్ అవార్డుపై ఉత్కంఠ నెలకొంది. అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడికి ఈ అవార్డును అందజేస్తారు. టోర్నీలో అత్యద్భుత రికార్డు నమోదు చేసిన ప్లేయర్లకు గోల్డెన్ బాల్, గోల్డెన్ బూట్, గోల్డెన్ గ్లోవ్ మొదలైన అవార్డులను ఆఖరి మ్యాచ్ పూర్తయ్యాక అందిస్తారు. అయితే వీటన్నింటిలో గోల్డెన్ బూట్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచకప్ 2022లో గోల్డెన్ బూట్ అవార్డు కోసం ముగ్గురు ఆటగాళ్లు ఒకరికొకరు గట్టిపోటీనిస్తున్నారు. ఫిఫా వరల్డ్‌కప్ సెమీఫైనల్స్ డిసెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్నాయి. గోల్డెన్ బూట్ అవార్డులో ఫ్రాన్స్‌కు చెందిన కైలియన్ ఎంబాప్పే అత్యధికంగా 5 గోల్స్‌తో ముందంజలో ఉన్నాడు. ఫ్రాన్స్ 15న మొరాకోతో సెమీఫైనల్ ఆడనున్న నేపథ్యంలో ఎంబాప్పే గోల్స్ పెరగవచ్చు. అలాగే అర్జెంటీనాకు చెందిన లియోనెల్ మెస్సీ, ఫ్రాన్స్‌కు చెందిన ఒలివర్ గిరౌడ్ కైలియన్ ఎంబాప్పేకి గట్టి పోటీనిస్తున్నారు. ఫిఫా వరల్డ్ కప్ 2022లో, మెస్సీ అర్జెంటీనా తరపున నాలుగు గోల్స్ చేశాడు. అతను తన జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. మరోవైపు ఫ్రాన్స్‌కు చెందిన ఒలివర్ గిరౌడ్ కూడా టోర్నీలో నాలుగు గోల్స్ చేశాడు. గోల్డెన్ బూట్ అవార్డు రేసులో కూడా ఉన్నాడు. అర్జెంటీనా జట్టు తన సెమీ ఫైనల్ మ్యాచ్‌ని డిసెంబర్ 14న క్రొయేషియాతో ఆడనుంది.

చైతన్యరథం




రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. వైసీపీ నేతల ఆస్తులు పెరుగుతుంటే ప్రజల ఆదాయం తగ్గుతోంది. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించాలి. భవిష్యత్తులో అసలు, వడ్డీ కలిపి ఏటా రూ.లక్ష కోట్లు రుణాలకే పోతుంది.

- యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి



# చంద్రబాబుతో బ్రిటీష్ ఉన్నతాధికారి భేటి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ మంగళవారం భేటీ అయ్యారు. భారత్, యుకె సంబంధాలు, జి 20 సదస్సుకు భారతదేశం నాయకత్వం వహించటం వంటి పలు అంశాలపై వారిరువురూ చర్చించుకున్నారు. జి 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి చంద్రబాబు హాజరయ్యారు. ఆ సమావేశంలో భవిష్యత్ ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. అనంతరం నీతి ఆయోగ్ సిఈఓ పరమేశ్వరన్ అయ్యర్‌ను కలిసిన చంద్రబాబు విజన్ 2047 పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలోనే బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ చంద్రబాబును కలిసి అదే అంశంపై చర్చించటం ప్రాధాన్యత సంతరించుకున్నది.





## వైసీపీ నేతల అవినీతి పరాకాష్టకి చేరింది : గోరంట్ల

రాజమండ్రిలో వైసీపీ నేతల అవినీతి పరాకాష్టకి చేరిందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. "ప్రజలు వద్దని చెప్పినా ఇళ్ల మధ్యలో కలెక్టర్ సారథ్యంలో ఎంపీ మార్గాని భరత్ ఇసుక ర్యాంపులు తెరుస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అవినీతి తారాస్థాయికి చేరింది. అయినా, కలెక్టర్ స్పందించటం లేదు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారుల నుంచి లాక్కొని వైసీపీ కార్యకర్తలకు పంచుకుంటున్నారు. దళిత యువకుడిని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడుతున్న ముఖ్యమంత్రి జగనే తొలి ముద్దాయి. అనంతబాబు బయటకు వస్తే దళిత యువకుడు కుటుంబానికి ప్రాణహాని ఉంది. సుప్రీం కోర్టు వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి సిగ్గుతో తలదించుకోవాలి. ఏడు రోజుల్లో ఉరిశిక్ష వేస్తామని దుర్మార్గుడు జగన్ దిశ చట్టం ప్రవేశపెట్టాడు. దిశ చట్టం ఏపీలో ఎక్కడైనా అమలవుతుందా? పేపర్ మిల్లుని మూసివేసేందుకు ఎంపీ భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వీధి పోరాటాలు చేస్తున్నారు. కంబాల చెరువు పార్కు అభివృద్ధి పేరుతో కార్పొరేషన్ నిధులు దోచుకుంటున్నారు. ఎంపీ మార్గాని భరత్ ప్రచార పిచ్చితో రాజమండ్రిలో అవినీతి తారాస్థాయికి చేరింది. ఘన చరిత్ర ఉన్న ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకును వైసీపీ నేతలు భ్రష్టుపట్టిస్తున్నారు." అని బుచ్చయ్య చౌదరి ధ్వజమెత్తారు.

## సంక్షిప్తం

### పర్యటన

విజయనగరం జిల్లాలో చంద్రబాబు పర్యటన ఖరారైంది. ఈ నెల 22, 23, 24 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

### జలాశయం

సోమశిల జలాశయానికి ఎగువ నుంచి 27 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. జలాశయం నుంచి పెన్నా ద్వారా 28 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. సోమశిల నీటి నిల్వ సామర్థ్యం 7.98 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 69 టీఎంసీలుగా ఉన్నది.

### మరో అల్పపీడనం

నేడు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. బుధవారానికి అల్పపీడన ద్రోణిగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## హెూదా ఏది?

కేంద్రం మెడలు వంచి హెూదా సాధిస్తానన్న జగన్మోహనరెడ్డి ప్రగల్భాలు ఏమయ్యాయని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశ్నించారు. హెూదా ఇచ్చేది లేదని కేంద్రం తెగేసి చెబుతున్నా సీఎం ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. కేసుల మాఫీ కోసం కేంద్రానికి పాదపూజ చేయటం మానాలని హితవు పలికారు.




LISTEN

నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో అన్నదాన కార్యక్రమం 200రోజులు పూర్తి చేసుకున్నట్లు అధ్యక్షుడు సుబ్బు తెలిపారు.

పరామర్శ

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి : అజీజ్



వరదలకు నష్టపోయిన రైతులకు నాసిరకం విత్తనాలు ఇవ్వడం కాదు నష్టపరిహారం ఇవ్వాలని నెల్లూరు జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అధికారులు ముందుగానే స్పందించి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. టిడిపి హయాంలో వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకున్నట్లు గుర్తు చేశారు.

అంతేనా!

## మూడేళ్లలో ఐదే ఇళ్ల నిర్మాణం: కేంద్రం

ప్రధాని మంత్రి ఆవాస్ యోజన పథకం అమల్లో వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. ఈ పథకం కింద రాష్ట్రానికి 2016లో 1,82,630 ఇళ్లు కేటాయిస్తే, టిడిపి హయాంలో 46,721 ఇళ్ల నిర్మాణం జరిగింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కేవలం 5 ఇళ్లు మాత్రమే నిర్మాణం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.